# అధికారులు అప్రమత్తంగా ఉండండి

## భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపి అరవింద్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ లేఖ రాసారు. లేఖలో ఇప్పటికే పనిచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఆర్అండ్‌బి, పోలీసు, విద్యుత్, ఆరోగ్యశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి యుద్ధప్రాతిపదికన సహాయ క చర్యలు చేపట్టాలని ఎక్కడ కూడా ప్రాణనష్టం జరగకుండా తగు చర్యలు చే పట్టాలని కోరారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 40 గేట్లు తెరిచినందున మత్సకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని కోరారు. వ్యవసాయ మోటార్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్స్యకారుఉల జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే బీజేపీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తం

## ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జుక్కల్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రజాపక్షం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందునా ప్రజలు అత్యవసరమైతేనే ఇంటి బయటకు రావాలని, వర్షాల వలన తడిసిన కరెంటు స్థంబాలు, విద్యుత్తీగలు, ఇనుప స్థంబాలకు దూరంగా ఉండాలన్నారు. ఇంట్లో విద్యుత్తు పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా వృద్దులు, పిల్లలు బయటకు రాకుండా చూసుకోవాలన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్తు స్థంబాలు తీగలకు దూరంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వరద కాలువలు, నదులకు దూరంగా వెళ్ళాలని, శిథిలావస్థలో ఉన్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు సూచించారు.

# అలుగు పారుతున్న చెరువులు, కుంటలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాలలో చెరువులు, కుంటలు నిండి అలుగు పారుతున్నాయి. సోమవారం వర్షపాతం తక్కువ నమోదు అయినప్పటికీ గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వరదలతో కాలువల ద్వారా చెరువులు కుంటలోకి భారీగా నీరు చేరుకుంది. మండల పరిధిలో 130 చెరువులు, కుంటలు ఉండగా దానిలో 75 చెరువులు, కుంటలు, అలుగు పారుతున్నాయని నీటిపారుదల శాఖ ఏఈఈ విజయ్ తెలిపారు. మండలంలో 15 పెద్ద చెరువులు ఉండగా దానిలో ఆరు చెరువులు నిండి పొంగి పొర్లుతున్నాయన్నారు. ఏడుపాయల ఆలయ క్షేత్రంలో ఉన్న వన దుర్గా ప్రాజెక్ట్ నుండి 12,000 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతుందన్నారు. ఎప్పటికప్పుడు చెరువులను కుంటలను, నీటిపారుదల శాఖ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు. మంజీరా నది వేగంగా ప్రవహిస్తున్నందున రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు, నీటిలోకి వెళ్ళకూడదు అన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు, రోడ్డున పడ్డ కుటుంబం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గరుగుల రాజు ఉన్న ఇల్లు వర్షానికి తడిసి కూలిపోయింది. ఉన్న ఇల్లు కూలిపోవడం తో కుటుంబం రోడ్డు పాలు అయిందని కన్నీరు మున్నీరయ్యారు. మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్ కూలిన ఇల్లును పరిశీలించడం జరిగింది.

# తెగిపోయిన తండా రోడ్డుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేపథ్యంలో శనివారం,ఆదివారం కురిసిన భారీ వర్షాలకు మెదక్ మండల పరిధిలోని మల్కాపూర్ తాండకు వెళ్లే రోడ్డు వరద ప్రవాహానికి పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తాండాకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవ్వడంతో తండా వాసులు బాబు,లఖ్య, రామ్ చందర్, శ్రీను, పత్యానాయక్, గోపాల్, బన్సి ఇతరులు సోమవారం రోడ్డుకు ఇసుక సంచులు, రాళ్లు, మట్టితో నింపి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. తెగిపోయిన రోడ్డును నడిచే విదంగా రోడ్డును బాగు చేశారు. వర్షానికి కొట్టుకుపోయిన మల్కాపూర్ తాండ రోడ్డును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను, చెరువులను తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

# శిథిలావస్థకు చేరిన ఇళ్లకు కార్పొరేషన్ నోటీసులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా గత రెండు రోజులుగా రికము లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన పాతర ఇళ్లు వర్షానికి కూలుతున్నాయి. సోమవారం పెద్దబజార్‌లో హనుమాన్ ఆలయం ఎదురుగా ఒక్కసారిగా ఇల్లు కుప్పకూలింది. పక్కనే దుకాణంతో పాటు నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఉదయం ఇల్లు కూలిన సమయంలో ఎవరూ లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. అదేవిధంగా పెద్దబజార్‌లోని కూలిపోయే దశలో ఉన్న మరో ఇల్లును కూడా గుర్తించి అధికారులు నోటీసులు అతికంచారు. గత మూడు రోజులుగా 35 ఇళ్లకు కార్పోరేషన్ నోటీసులు అతికించారు. కూలిపోయే దశలో ఉన్న ఇళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నివసించవద్దని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సూచిస్తున్నారు. ప్రాణనష్టం, ప్రమాదం జరగక ముందే ముందస్తు జాగ్రత్తగా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో కూలిపోయే దశలో ఉన్న ఇళ్లను అధికారులు గుర్తిస్తున్నారు. ఇందుకు సంబంధించి నగరంలోని దుబ్బ, గాజుల్‌పేట్, పవన్‌నగర్, అరుంధినగర్, ముదిరాజ్‌గల్లీ, బోర్గాం(పి) లలో గత మూడు రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు 35 ఇళ్లకు నోటీసులు అందజేశారు. ఇందుకు ఇంటి యజమానులు సహకరించాలని కార్పోరేషన్ అధికారులు కోరారు.

# రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బుంగలు పడిన చెరువులు, పంటలకు, రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని, ప్రజలు ఎవ్వరూ అధైర్యపడొద్దని జిల్లా యంత్రాంగం మొత్తం అండగా ఉంటుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు భరోసా ఇచ్చారు. అధిక వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. సోమవారం మెదక్ మండలంలోని తిమ్మనగర్, రాయన్ పల్లి, మల్క పూర్, గ్రామాల్లో హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని ముత్తాయి కోట, లింగసాన్ పల్లిలో వర్షం కారణంగా ధ్వంసం అయన రోడ్లు, పంటలు, కాలువలు, చెరువులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సంఘటనలు జరిగిన తర్వాత మేల్కొనకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్లయితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయినవని ఏ సమయంలోనైనా బ్రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లిస్ట్ తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం అందజేయాలని అటువంటి లిస్టును మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓలకు అందజేయడం జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. తాండాలకు వెళ్లే రహదారులు భారీ వర్షాన్ని కొట్టుకపోవడం వల్ల ప్రజల రవాణా వ్యవస్థ దెబ్బ తినకుండా, చెరువులకు పడిన బుంగలను తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెదక్, హావేలి ఘనపూర్ తహసీల్దార్లు లక్ష్మణ్ బాబు, నవీన్, ఇరిగేషన్ అధికారులు నాగరాజు, శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# గజ్వేల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, తంజిముల్ మజీద్ కమిటీ చైర్మన్ మథిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంట రుణమాఫీ, 6 గ్యారంటీలతో పాటు ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా నిరూపించాలని కోరారు. ముఖ్యంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. గజ్వేల్‌తో తనకు ఎంతో అనుబంధం ఉందని, అలాగే అక్కడి సమస్యల పరిష్కారంలో తన వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన పక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరీ చేయించుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, యాదగిరి, డాక్టర్ వహీద్, రామా గౌడ్, వెంకటస్వామి, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నేతలు సుభాష్ చంద్రబోస్, సమీర్, రాములు గౌడ్, జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, ఎక్బాల్, శివారెడ్డి, బలరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు

## మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్:** భారీ వర్షాలతో అస్తవ్యస్తంగా మారిన గజ్వేల్ మున్సిపల్ పరిధిలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న గు డిసె వాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, కమిషనర్ నర్సయ్య పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్, తూప్రాన్ రోడ్డులో నీటి నిల్వలను క్లియర్ చేయడంతో పాటు ప్రజ్ఞాపూర్ ఊర చెరువును పరిశీలించి సూచనలు చేశారు. అలాగే ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.మరో రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివాంస ఉండవద్దని తెలిపారు. కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, రజిత గౌడ్, కురాకుల శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ శ్రీధర్ రెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్, సిపి

## దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణలోని భారీ ప్రాజెక్టులలో ఒక్కటైన జిల్లా పోచంపాడ్‌లోని శ్రీరాంసాగర్ రిజర్వాయర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సిపి కల్మేశ్వర్ సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్‌లో నీటి మట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.00 టిఎంసిలకుగాను ప్రస్తుతం 1088.8 అడుగులు 72.6 టిఎంసిల వద్ద నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. పరివాహక ప్రాంతాలలో భారీ వర్షాలుఉ కురుస్తుండటంతో ఎగువ ప్రాంతాల నుండి ప్రస్తుతం రెండు లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందన్నారు. దీంతో 40 ఫ్లడ్‌గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి లక్షా 63 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్‌కు వివరించారు. పూర్తిగా అదుపునే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నామని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుత లెవల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ ఎగువ నుండి వస్తున్న ఇన్‌ఫ్లోకు అనుగుణంగా వరదజలాలను దిగువకు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీబ్యాక్‌వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ,చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరివాహక ప్రాంతంవైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిర్యాల్, సావెల్, తడ్‌పాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరుపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సిబ్బంది అందరూ అంకితభావంతో పని చేయాలని, ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతో కూడిన చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంటా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట బోదన్ ఆర్డీ రాజాగౌడ్, ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ తదితరులున్నారు.

# మంటపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## శాంతి కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** వినాయక నవరాత్రి వేడుకలు మిలాద్ ఉన్ నబి వేడుకలు శాంతియుత వాతావర్ణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం నాడు కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వివిధ మత సంఘాల నాయకులు పోలీసు రెవెన్యూ విద్యుత్,నీటి పారుదల శాఖల అధికారులు సంబందితశాఖల అధికారులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 నుంచి 11రోజుల పాటు జరిగే వినాయక చవితి నవరాత్రి వేడుకులు 17వ తేది న జరిగే మిలాద్ ఉన్ నబి వేడుకలు శాంతి యుత వాతవరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ మత సంఘాల నాయకుల అభిప్రాయాలను కలెక్టర్ ఎస్పీ రూపేష్‌లు తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను వినియోగంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అదికారులను ఆదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ట్రాపిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని రోడ్లపై ఉన్న గుంతలను ఆర్అండ్‌బి శాఖ అధికారులు యుద్ద ప్రాతిపాదికన పూడిపించాలన్నారు. వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటను జరగకుండా పోలీసు నీటిపారుదల శాక అదికారులు అవసరమైన చర్యలు తీసుకోవలన్నారు. వినాయక నిమజ్జనాలు జరిగే ప్రాంతాలలో ఏర్పాటు క్రేన్ల ఏర్పాటు ఇలాంటివి చేపట్టాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి నిమజ్జననానికి తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పీ టాయిలెట్లు ఏర్పాటు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు తాగునీటి సరఫరా ఇలాంటివి చేపట్టాలన్నా. ఆర్డిబ్యూ ఎన అధికారులను కలెక్టర్ అదేశించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా విద్యుత్ సరపరాలో అంతరాయం కలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు .శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అవవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అదికారులు కలెక్టర్ సూచించారు. నవరాత్రుల సందర్బంగాచేపట్టే బందోబస్తు వివరాలను ఎస్పీ వివరించారు. పోలీస్ శాఖ ఆద్వర్యంలో నిర్ణీత నమూనాలో వినాయక మండపాల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవాలని వినాయక మండపాలవద్ద అవాంచనీయ సంఘటన జరగకుండా వినాయక మండపాల నిర్వాహకులు ప్రతి రోజు రాత్రి కాపాలా ఉండాలన్నారు. నైట్ డ్యూటీ పెట్రోలింగ్ వచ్చే పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎస్పీ సూచించారు. అవాంచనీయ సంఘటన జరగకుండా అడుగడుగున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపనున్నట్లు ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ అద్వర్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. నిమజ్జనం సందర్బంగా వినాయక విగ్రహాల శోభాయాత్రలు ,విద్యుత్ వైరులు విగ్రహాలను తరలించే వాహనాలకు తగలకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. మట్టి విగ్రహాల అవశ్యకతను తెలిపేలా పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆద్వర్యంలో రూపిందించిన గోద పత్రికను కలెక్టర్ జిల్లా ఎస్పీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు వివిద మత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యవసరాల ధరలకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పి వినోద




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** పెరిగిన నిత్యవసరాల వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా పిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్ వల్లూర క్రాంతి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పివినోద మాట్లాడుతూ ప్రధాని మోదీ అధికారం చేపట్టాక పేద మధ్య తరగతి కుటుంబాలపై ఎనలేని భారం పడుతుందని కారణం రోజురోజుకు నిత్యావసర వస్తువు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పేదవాడు రెండు పూటల పౌష్టికాహారం తినే పరిస్థితులు లేవన్నారు. మరో పక్క దేశంలోని ప్రజలకు అచ్చే దిన్ వచ్చాయని అని మోదీ పదే పదే అంటున్నాడు. మంచి రోజులు ఎవరకి వచ్చాయో మోదీ చెప్పాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు వచ్చాయా. మోదీ హాయాంలో కార్పొరేట్ సంస్థలకు ఉడికించి పెడుతున్నాడు. దేశ సంపదనంత వారికి దోచి పెడుతున్నాడు అందుకే మోదీ ప్రజా వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అలాగే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పురీ గుడిసెలు, వెనుకున్న సంగారెడ్డి, సదాశివపేట వాసులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ రహిమాన్ ,షఫి తాజుద్దీన్, ముంగి ,రమేష్, అనురాధ ,శంకరప్ప, కాశీ వజర్వేద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో శ్రావణమాసం చివరి సోమవారం శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో లోక కళ్యాణార్థం పూర్వ సాంప్రదాయం ప్రకారం సహస్ర బిల్వార్చన ఏకాదశ రుద్రాభిషేకం పూజ మొదలగు కార్యక్రమాలు జరిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు, అకౌంటెంట్ శంకర్ శర్మ, ఆగమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బంది సస్పెన్షన్ షోకాజ్ నోటీసులు

## జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**మన తెలంగాణ/కొల్చారం:** మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆగస్ట్ 31న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేయగా విధులకు గైరాజరైన సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పత్రిక ప్రకటన లో వెల్లడించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని తనిఖీ చేయగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్ విధుల్లో లేకపోవడంతో షోకాస్ నోటీసు జారి చేయడం జరిగినది. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్, సస్పెండ్ చేయడం జరిగింది. ఆయూష్ సిబ్బంది అయిన డా॥ హర్ష, అయుష్ మెడికల్ ఆఫీసర్ రజిత, అయుషీ కాంపౌడర్ పెంటయ్య, సపోర్టింగ్ స్టాప్ లను ఉద్యోగం నుంచి తొలగించినట్లు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ పత్రిక ప్రకటనలో వెల్లడించారు.

# చింత స్వామి కుటుంబానికి అండగా ఉంటాం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కొడుకును కోల్పోయి పుట్టెడు దుః ఖంలో ఉన్న పిల్లుట్ల చింత స్వా మి కుటుంబాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి పరామర్శించారు. చింత శ్రీధర్ మరణం బాధాకరమని, చింత స్వామి కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. క్షనికావేశంలో యువకులు తొందర పాటు నిర్ణయాలు తీసుకుని తల్లిదండ్రులకు పుట్టెడు శోకం మిగిల్చవద్దని ఆమె అన్నారు. తాజామాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, తాజామాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మం డల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,మాజీ కో ఆప్షన్ మెంబర్ లాయక్, మర్రి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు యాదగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాజీ వైస్ ఎంపిపి సిలువేరి జ్యోతి ఆంజనేయులు, జిల్లా కార్మిక సంఘం నాయకులు సిలువేరి వీరేశం,పానగారి వెంకటేష్, బ్యాగరి నర్సయ్య, పెద్దగొట్టి ముక్కుల శ్రీశైలం యాదవ్, తిమ్మాపూర్ అశోక్ గౌడ్, చెన్నాపూర్ ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే హెల్ప్‌లైన్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**జిల్లాలో, పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారనంగా అవ్యసరమైతే తప్ప ఎవరూ బయటకు రాకూడదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రజలనుద్దేంచి అన్నారు. నగరవాసులకు వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బంది ఉన్న క్యాంపు కార్యాలయం నెంబర్ 8309038027 లేదా జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08462220183 కు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

# అధికారుల సూచనలు పాటించాలి

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పి అఖిల్ మహజన్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి / ఇల్లంతకుంట / గంభీరావుపేట / వీర్నపల్లి :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అధికారుల సూచనలు తప్పకుండా పాటిస్తూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇల్లంతకుంట మండలం జవారీపేట నర్సక్కపేట గ్రామాల మధ్య గల బిక్క వాగు, అదే మండలంలోని కందికట్కూర్ గ్రామంలో లో లెవల్ వంతెన, జవారీ పేట గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో నిలిచిన నీటిని, జవారీపేట గన్నేరువరం రోడ్డును కలెక్టర్, ఎస్పి అఖిల్ మహజన్ పరిశీలించారు. పూర్తి స్థాయిలో నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవారీపేట జిపి వద్ద ఉన్న ఇండ్ల వద్ద నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సెక్రటరికి సూచించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయాన్ని కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో సందర్శకులను లోనికి అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశించారు. జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి, వన్‌పల్లి వద్ద లో లెవల్ వంతెనలు, గర్జనపల్లిలో ఇల్లు కూలిపోగా, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు ఏంఏ ఫారూఖ్, భూపతి, మారుతి రెడ్డి, ఎంపిడివో శశికళ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/భీమదేవరపల్లి:హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా నక్షత్రదీక్ష మాల విరమణ కార్యక్రమం వైభవంగా జరిగింది. సోమవారం నక్షత్రదీక్ష మాల ధరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయంలో కోడెను కట్టి పంచామృత రుద్రాభిషేకం, అనంతరం విశేష పుష్పాల చేత పుష్పార్చన నిర్వహించారు. నక్షత్ర దీక్షస్వాములు మంత్రితో కలిసి వీరభద్రస్వామి కొండపైకి కాలి నడకన ఎక్కిఆత్మలింగాన్నిదర్శించుకున్నారు.గురుస్వామి మొలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలోమాలవిరమణనిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ.. ప్రాచీన కాకతీయుల కాలం నుండి కొలువైన కొత్తకొండ వీరన్న ఆలయాన్నిఅన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. వీరభద్రస్వామి ఆలయం పక్కనే ఉన్న స్వామి వారి కొండపైకి సామాన్య భక్తులు ఎక్కడం కోసం మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించారని, మళ్లీ సిఎంనుఆలయానికి తెచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరీ లక్ష్మ న్ కుమార్ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు వెలిచాల రాజేందర్ రావు, వొడితెల ప్రణవ్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కర్ణకంటి మంజులరెడ్డి పాల్గొన్నారు.



## వరద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : త్రిపుర వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ పిలుపు మేరకు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో 1000 కుటుంబాలకు సరిపడా నిత్యావసర సరుకులు, దుస్తులు, వంట సామాగ్రిని త్రిపుర రాష్ట్రానికి తరలించే కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ , రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ స్వయంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిష్ణు దేవ్ వర్మ ఛాయాచిత్రాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు గవర్నర్ కు బహుకరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ డొనేషన్ లో ముందంజలో వుందన్నారు జిల్లాలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ ను బలోపేతం చెయ్యాలని ఇందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి. వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ అజయ్ మిశ్రా, ప్రదాన కార్యదర్శి ఎ. శ్రీరాములు, వివిధ జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెగిన రోడ్ల పరిశీలన



ప్రజాపక్షం/సంగెం: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో సంగెం మండలం నార్లవాయి క్రాస్ రోడ్డు వద్ద తెగిన తాత్కాలిక రోడ్డును సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లబెల్లి, మొండ్రాయి మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు పనులు జరుగుతుండగా నిర్మిస్తున్న కల్వర్టుల కోసం నార్లవాయి క్రాస్ వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు భారీ వర్షాలతో కొట్టుకపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సోమవారం ఎమ్మెల్యే అక్కడికి వచ్చి సందర్శించారు. తాత్కాలిక రోడ్డును నిర్మించాలని, కల్వర్టుల నిర్మాణం పూర్తిచేసి రోడ్డు పనులు పూర్తిచేయాలని, కాట్రపల్లి, వెంకటాపురం గ్రామాల మధ్య రోడ్డు తెగిన రాకపోకలు అంతరాయం ఏర్పడినట్లు తన దృష్టికి వచ్చిందని వెంటనే రోడ్డు పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు.తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, జనగాం రమేశ్, మెట్టుపల్లి రమేశ్, నరహరి, ప్రభాకర్, కేశవులు, అధికారులు ఉన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : విద్యార్థులు చదువుతోపాటు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. ఖిలా వరంగల్ మండలంలోని ఎస్సీ హస్టల్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి, ప్రసంగించారు. నేటి విద్యార్థులే రేపటి బావిభారత నిర్మాతలని క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్న శిఖరాలను అవరోధించాలని, విద్య కాషాయకరణకు, విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు సైతం పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపైన ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాల్లో హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు.నాయకులు శివ కుమార్, అభిరామ్,ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా ఎస్‌సి, ఎస్‌టి కోర్టు పిపిగా ఆరెల్లి రాములు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది ఆరెల్లి రాములును ఇంచార్జిగా తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా రెండవ అదనపు కోర్టులో ఆరెల్లి రాములు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు స్పెషల్ ఎస్సీ ఎస్టీ కోర్టుకు ఇంచార్జిగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు ఈ నియామకం కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి, జూలూరి శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మ ణ్, ఎస్.జనార్దన్ గౌడ్, కొత్త ప్రకాష్, కటకం శ్రావణ్ కుమార్, తుమికి పవన్ కుమార్, జి.శ్రీనివాస్ గౌడ్, డి వి రమణ పలువురు అభినందనలు తెలిపారు.

## కూలిన ఇళ్ల స్థానంలో..

# ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

**అధైర్య పడొద్దు...ప్రభుత్వం ఆదుకుంటుంది**

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



ప్రజాపక్షం/మహబూబాబాద్: ప్రజలు అధైర్యపడొద్దని...జరిగిన ఘటనలపై ప్రభుత్వం దృష్టి సారించి ఆదుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటిసరఫరా, స్త్రీ, శిశు శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మహబూబాబాద్ ఎంపీపోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌లతో మరిపెడ మండలం సీతారాం తండా, మహబూబాబాద్‌లోని పలు కాలనీలు బాధితులను, బంధం చెరువు, మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం రోడ్డు, కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి రైల్వేట్రాక్, పలు కాలనీ వాసుల పరిస్థితి, రావిరాల వరద బాధితులను పరామర్శించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... సీతారాం తండా పూర్తిగా ఏటి సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్నదని, దీని వల్లనే తండావాసుకలు వరద తాకిడి వచ్చిందని పేర్కొన్నారు. ఏదేమైన ఇక్కడ నివాసం మంచిది కాదని, సీతారాం తండాకు త్వరలోనే మంచి ప్రాంతాన్ని ఎంపిక చేసి అక్కడ తండా వాసులకు ఆశ్రయం కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భీభత్సం సృష్టించిందన్నారు. ప్రజలను కోలుకోని దెద్ద తీసిందన్నారు. మరో రెండు రోజుల పాటు ప్రజలు బయటకు రాకుండా ఇళ్లలోనే ఉం డాలని సూచించారు. భారీగా కురుస్తున్న వర్షాలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగ పని చేయాలన్నారు. కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇం డ్లను మంజూరీ చేస్తామని తె లిపారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. సమాచారం అందిస్తే వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారన్నారు. అదనపు కలెక్టర్లు డేవిడ్, ఏఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్డీవో అలివేలు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమీషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, కేసముద్రం, మరిపెడ, నెల్లికుదరు తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

## గైర్హాజరైన వైద్యులపై సస్పెన్షన్ వేటుకు ఆదేశం



ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు. రిజిస్ట్రర్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విధులకు హాజరుకాని డాక్టర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సాంఘిక సం క్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అంతేగాకుండా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. తహశిల్దార్ కె శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్, తదితరులున్నారు.

# ప్రజలు తప్పుగా అర్థం చేసుకున్నారు

**ముంపు గ్రామాల ప్రజల నిరసనపై స్పందించిన దొంతి మాధవరెడ్డి**



ప్రజాపక్షం / నల్లబెల్లి : రంగయ్యచెరువు రిజర్వయర్ నిర్మాణం చేపట్టుటకు గ్రామాలను ముంపునకు గురి ప్రజలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర భారీ నీటిపారుదాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డినిఅనుమతులు కోరానని ప్రజలు తప్పుగా అర్థం చేసుకున్నారని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు . సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2009లో 36 వేల ఎకరాలకు సాగు నీరు అందించుటకు రంగయ్యచెరువు ,ఎర్రచెరువులను అనుసంధానం చేసి రిజర్వయర్ చేసేందుకు 330 కోట్ల నిధులను మంజూరి చేశారని చెప్పారు . నాటి నుండి పనులు ప్రారంభ దశలో ఉన్నప్పుడు అనేక అవంతరాలు ఏర్పాడ్డాయని 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక కాంగ్రేస్ ప్రభుత్వానికి దొంతి మాధవరెడ్డికి ఎక్కడ పేరు వస్తుందో అని ప్రాజెక్టును రద్దు చేసిందని చెప్పారు . బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీడిజైన్ చేసి కేవలం పాత పైపులతో పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు . గోదావరి నీళ్లతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఇప్పుడు ఉన్న చెరువుల కేపాసిటి సరిపోవడం లేదని 36 వేల ఎకరాలకు సాగు నీరు అందించలంటే రెండు రంగయ్య ,ఎర్ర చెరువులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు . గత నెల జయశంకర్‌భూపాలపల్లి జిల్లా దేవాదుల ఇంటెక్‌వెల్‌లో జరిగిన రాష్ట్ర భారీనీటిపారుదాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ సాగు నీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు . నియోజక వర్గ ఎంఎల్‌ఏగా నియోజక వర్గంలో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల గురించి సమావేశంలో ప్రస్తవనకు తీసుకెళ్లానని అందులో బాగంగానే రంగయ్యచెరువు రిజర్వయర్ గురించి మంత్రులకు చెప్పడం జరిగిందన్నారు . ఉన్న చెరువులను ఉన్నంత వరకే ప్రాజెక్టు నిర్మాణం చేసి రైతులకు సాగు నీరు అందింజడం జరుగుతుందని కానీ భూములను ,గ్రామాలను ముంచి ప్రజల అనుమతి లేకుండా రిజర్వయర్ నిర్మాణం చేపట్టే ప్రసక్తే లేదని పేర్కొన్నారు . బిఆర్ఎస్ నాయకులు మాత్రం అమాయక ప్రజలను రెచ్చగొట్టి ఎంఎల్‌ఏ దిష్టిబొమ్మ దగ్ధం ,శవయాత్రలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఇది సరైంది కాదని హెచ్చరించారు . బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో మాజీ ఎంఎల్‌ఏ ఎన్నిఅక్రమాలకు పాల్పడ్డ ఎనాడైన దిష్టిబొమ్మలు, శవయాత్రలు చేశామా అని వాపోయారు. రైతుల కోసం గోదావరి నీటి ఎక్కువ వాడుకోవడం ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో ప్రస్తావించడం తప్పా అని ప్రశ్నించారు. కా ంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చార్ల శివారెడ్డి,అజ్మీరతిరుపతి, మామిండ్లరాజిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులు వేగవంతం



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సమీక్షించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 9న జిల్లా పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజీ కళా క్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ సిటీ, ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో పాటు కుడా, మున్సిపల్, ఆర్ అండ్ బీ, సాగునీటి పారుదల, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్నపనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు.హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , హనుమకొండ,నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 9న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని అజిత్ రెడ్డి అన్నారు. బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం పనులను నగరం మేయర్ గుండు సుధా రాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు.

# కోనారెడ్డి చెరువును సుందరీకరిస్తాం

ప్రజాపక్షం/వర్ధన్నపేట : గత మూడు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని కోనారెడ్డి చెరువు కాలువ నుంచి వస్తున్న నీరు, దమ్మన్నపేట నుంచి వస్తున్న నీళ్లతో కోనారెడ్డి చెరువులోకి నీళ్లు రావడంతో రెండు చోట్ల బుంగ పడిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం చెరువును పరిశీలించారు. అనంతరం కోనారెడ్డి చెరువు కట్టకు బుగను పరిశీలించి గత ప్రభుత్వం చెరువు మరమ్మతు పేరుతో కోట్లాది రూపాయలు దండుకొని చెరువు కట్టను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం శాశ్వత పరిష్కారం కింద సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి రూ. 100 కోట్ల నిధులు తీసుకొచ్చి సీఎన్ఎస్ పద్ధతి ద్వారా కట్టను నిర్మిస్తే మత్స్యకార కుటుంబాలు చెరువు పైన ఆధాపడి ఉన్నారన్నారు. అలాగే మినీ ట్యాంకు బండ్‌గా సుందరీకరణ చేస్తే పర్యాటక కేంద్రంగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత కొద్ది రోజుల క్రితం కోణా చలం కెనాల్ నుంచి కోనారెడ్డి చెరువుకు వచ్చే నీటిని సందర్భించి ఎమ్మెల్యే సొంత నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది. అలాగే రైతులు కోనారెడ్డిపేట చెరువు అక్రమణకు గురైంది చెపుతున్నారు. దానిని హైడ్రా తరహాలో వాద్ర తీసుకొని వచ్చి దురాక్రమాలు అరికట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం కురిసిన అకాల వర్షాలకు చెరువు కట్టకు బుంగ పడటంతో వర్షంలో సైతం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులకు సహకరించి కట్ట బుంగ పూడ్చటానికి కృషి చేసిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



### రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ఆదేశం

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఏసీపీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నాలాలు సరిగా లేక రోడ్డుపైకి నీరు రావడంతో సోమవారం ఆ ప్రాంతాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు.కొత్తపల్లిలోకోతకు గురైన రోడ్డును పరిశీలించి మరమ్మతు పనులు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కాంగ్రెస్, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 17 దరఖాస్తులు

**జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రజావాణి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, ఈడిఏం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసన



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: విద్యుత్ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానానికి బదులు మెరిట్ కమ్ సీనియారిటి విధానాన్ని అమలు చేయడాన్ని నిరసిస్తూ ఎస్సీ, ఎస్టీ ఎలెక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నక్క సురేష్, సంకె రవీందర్ మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ రద్దు చేయడం సరియైంది కాదన్నారు. అనేక మంది ఉద్యోగులకు నష్టం జరగనుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ మాత్ర మే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసోసియేషన్నాయకులు సత్యమయ్య, బాషపాక మోహన్, రాజలింగం,రవీందర్,కొత్త స్వామిదాస్, నందూరి ప్రసాదరావు, మదార్, ప్రభాకర్, విజయ్, అశోక్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ నిబంధనలు పాటించాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలోని ప్రైవేట్ దవఖానాలు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆస్పత్రులు సాయిరత్న, ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, ప్రధాన్ హాస్పిటల్, సూర్యా హాస్పిటల్, తిరుమల మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్, బీవీ క్లినిక్ లను సోమవారం డిఎం అండ్ హెచ్ఓ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా వంటి కేసులు నమోదైతే సమాచారం జిల్లా వైద్య శాఖ కార్యాలయానికి అందించాలన్నారు. డాక్టర్ల లిస్టును బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ డాక్టర్లు, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే వైద్యులు, విధుల సమయాల్లో ప్రైవేటుగా ప్రాక్టీస్ చేయవద్దన్నారు. అనుమతి లేకుండా నడిచే ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిఓఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, మాస్ మీడియా అధికారి శ్రీదేవి, డిడిఎం మధు పాల్గొన్నారు.

# కోట్లలో డబ్బు కొల్లగొట్టిన సైబర్ నిందితుల జంట అరెస్టు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



ప్రజాపక్షం/వరంగల్‌క్రైమ్: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందిస్తామని మోసానికి పాల్పడుతూ అన్‌లైన్‌లో దేశ వ్యాప్తంగా ప్రజల నుండి కోట్ల రూపాయలను కొల్లగొట్టిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక మహిళతో సహ ఇద్దరు సైబర్ నేరగాళ్ళను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధ్వర్యంలో పని చేస్తూన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు సోమవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు చెక్కు బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్‌లను, సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్ (38), ప్రీతి (32) ఈ ఇద్దరు సైబర్ నిందితులు గత కొద్ది కాలంగా పెట్టిన పెట్టుబడికి ఎక్కువ డబ్బులు తిరిగి వస్తాయని తప్పుడుప్రచారంతో గొల్డ్‌మ్యాన్ సచ్, యాం బ్రాండింగ్స్ అనేతప్పుడు వెబ్‌సైట్లలో ప్రజలతో భారీ మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టించి, ఇలాంటి పెట్టుబడుల కోసం నిందితులు రెండు ప్రవైయిట్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఈ ఖాతాల్లో జమయిన డబ్బును విత్ డ్రా చేసి ఈ సైబర్ జంట జల్సాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేసే వారు. ఇదే రీతిలో హనుమకొండకు చెందిన ఒక వ్యక్తి ఈ సైబర్ నేరగాళ్ళ తప్పుడు ప్రచారాన్ని నమ్మి వీరూ సూచించిన నకిలీ వెబ్ సైట్లలో సూమారు 28 లక్షల రూపాయలనుపెట్టుబడి పెట్టి మోసపోయినట్లుగా గుర్తించాడు. దీనితో వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులను ఆశ్రయించడంతో పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సైబర్ క్రైం ఏసిపి విజయ్‌కుమార్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నాలజీ అధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు నిన్నటి రోజున ఈకిలాడీ జంటను చెన్నైయ్‌లోని సలయూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి స్థానిక జిల్లాలో కోర్టులో హాజర్‌పర్చిన అనంతరం సైబర్ విభాగం పోలీసులు నిందితులను ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తీసుకవచ్చారు.అరెస్టు చేసిన నిందితులను పోలీసులు విచారించగా నిందితులు వరంగల్ కమిషనరెట్ పరిధిలో రెండు సైబర్ నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు, దేశ వ్యాప్తంగా సూమారు 150కి పైగా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి పెట్టుబడుల రూపంలో కోట్ల రూపాయల డబ్బులను వసూళ్లకు పాల్పడగా, ఈ సైబర్ నేరస్థుల జంట తెలంగాణ రాష్ట్రంలో 15నేరాల్లో మూడు కోట్లకు పైగా డబ్బు వసూళ్ళు చేసినట్లు నేరస్థులు అంగీకరించడం జరిగింది. ముఖ్యంగా ఇంత మొత్తంలో మోసానికి పాల్పడిన నిందితులు ఏ ఖాతాలకు డబ్బు మళ్లించారు. అనేదానిపై కూడా విచారణచేపట్టడంతోపాటుఈ నేరాల్లో ప్రత్యక్ష్యం గాని,పరోక్షంగాని పాల్గోన్న నిందితులను అరెస్టు చేయ డం జరుగుతుందని, అలాగే నిందితులు వినియోగించిన బ్యాంక్ ఖాతాల సంబందించిన లావాదేవిలను నిలిపివేయవద్దాయని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఈ సైబర్ నేరస్థుల జంటను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలుచరణ్‌కుమార్, శివకుమార్, ఏఏఓసల్మాన్‌పాషా,కానిస్టేబుళ్ళురాజు, ఆంజనేయులు, దినేష్, అనూషలను పోలీస్ కమిషనర్ అభినందించారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

